రాగం :

తాళం :

రచన : డా|| ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 67. ఓంకార స్వర మధుర

ఓంకార స్వర మధుర సాకారా !

శృంగార రస శిఖర సంచార !

వరా ! ఈశ్వరా ! వేంకటేశ్వరా !

కనవేరా ? దయగనవేరా !!

ఐహిక సుఖములు రోసితిరా

ఆత్మ సమర్పణ చేసితిరా !

శాశ్వత శాంతి ననుగ్రహింపరా !

శ్రీకైవల్యపు పథము జూపరా !!

సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ !

నిత్యానంద శుభస్థితి నిమ్మా !

ధర్మోద్ధారా ! దర్శనమీరా !

దివ్య కాంతి నీ భవము బాపరా !!